తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి


www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

మంగళవారం
9 సెప్టెంబర్ 2025

Follow :





# డ్రగ్ మాఫియా చేతికి సింథటిక్ డ్రగ్స్


## హైదరాబాద్‌లో డ్రగ్ మాఫియా జాడ

### శ్రీనివాస్ విజయ్ నెట్‌వర్క్‌లో మాఫియా లింక్‌లు

**సిటీ బ్యూరో, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):**

హైదరాబాద్‌లో ముంబై పోలీసులు ఛేదించిన భారీ డ్రగ్ నెట్‌వర్క్‌లో మాఫియా సంబంధాలున్నట్లు అనుమానిస్తున్నారు. ఈ కేసులో అరెస్టయిన నిందితులకు నేర చరిత్ర ఉండటం, కీలక నిందితులకు మాఫియాతో లింక్‌లు ఉండటంతో అంతర్జాతీయ డ్రగ్ స్మగ్లింగ్‌పై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఆగస్టు 8న నమోదైన ఈ కేసులో హైదరాబాద్ చర్లపల్లి పారిశ్రామిక వాడలోని వాగ్దేవి ల్యాబ్స్‌లో మెఫిడ్రిన్ డ్రగ్ తయారవుతున్నట్లు గుర్తించి, స్టింగ్ ఆపరేషన్‌తో నిర్వాహకుడు శ్రీనివాస్ విజయ్ వోలేటి, సహాయకుడు తానాజీ పండరినాథ్ పట్వారిని అరెస్ట్ చేశారు. శ్రీనివాస్ విజయ్ డ్రగ్స్ తయారు చేసి, దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌కు తరలించే నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశాడు. గతేడాది ముంబైలో ఇతడు డ్రగ్స్ సరఫరా చేస్తున్న గ్యాంగ్ పట్టుబడినప్పటికీ, పలుకుబడితో అరెస్ట్ నుంచి తప్పించు కున్నాడు. ఈ నేపథ్యంలో పాత నేరస్తులు, మాఫియాలో తిరిగే వారు డ్రగ్ స్మగ్లింగ్‌లో పట్టుబడ్డారు. గత నెలలో బంగ్లాదేశ్‌కు చెందిన ఫాతిమా మురాద్ షేక్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, ఈ నెట్‌వర్క్ వివరాలు బయటపడ్డాయి. మొత్తం 12 మంది నిందితులు పట్టుబడ్డారు, వీరిలో ఫైజల్, ముస్తఫా హైదరాబాద్‌కు వచ్చి శ్రీనివాస్ విజయ్ నుంచి డ్రగ్స్ తీసుకెళ్లారు. వీరికి సహకరించిన ముస్తఫా ఖాన్ ముంబైలోని గల్లీల నుంచి మాఫియా డాన్‌ల వరకు పరిచయాలు కలిగి ఉన్నాడు.

ఈ ముగ్గురు తరచూ హైదరాబాద్‌కు వచ్చి, శ్రీనివాస్ విజయ్ నుంచి భారీగా డ్రగ్స్ కొని, బస్సులు, సొంత వాహనాల్లో తరలించేవారు. కొన్నిసార్లు ముంబై నుంచి వచ్చిన ఆర్డర్ల మేరకు కొరియర్‌లో, మరికొన్ని సందర్భాల్లో శ్రీనివాస్ స్వయంగా డ్రగ్స్ సరఫరా చేసేవాడు. హైదరాబాద్‌లో తయారైన సింథటిక్ డ్రగ్స్ ముంబై ముఠాల చేతికి చేరి, దేశంలోని వివిధ ప్రాంతాలకు సరఫరా అయ్యాయి. ఈ నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించేందుకు శ్రీనివాస్ విజయ్‌ని కస్టడీలోకి తీసుకుని ముంబై పోలీసులు మరింత దర్యాప్తు చేస్తున్నారు.



### ముంబై మాఫియా లింక్‌లతో శ్రీనివాస్ విజయ్

వాగ్దేవి ల్యాబ్స్ నిర్వాహకుడు శ్రీనివాస్ విజయ్ డ్రగ్స్ తయారు చేసి, వాటిని దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌కు తరలించే నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. ఈ నేపథ్యంలోనే గతేడాది ముంబై పోలీసులకు ఇతడు డ్రగ్స్ సరఫరా చేస్తున్న గ్యాంగ్ చిక్కింది. అందులో శ్రీనివాస్ విజయ్ కూడా నిందితుడిగా ఉన్నప్పటికీ, తనకున్న పలుకుబడితో అరెస్ట్ నుంచి తప్పించుకుని నోటీసులతో బయటపడ్డాడు. ఈ నేపథ్యంలోనే అప్పుడు అక్కడున్న డ్రగ్ పెడ్లర్లకు ఇతర ప్రాంతాల నుంచి డ్రగ్ సరఫరా అవుతున్న విషయాలపై అనుమానాలు వచ్చాయి. అక్కడున్న పాత నేరస్తులు, మాఫియాలో తిరిగే వారు అప్పుడప్పుడు డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడ్డారు. ఈ నేపథ్యంలో గతేడాది పట్టుబడ్డ నిందితుల నెట్‌వర్క్‌పై కన్నేసిన ముంబై పోలీసులకు భారీ స్మగ్లింగ్ ముఠా చిక్కింది. గత నెల 8వ తేదీన బంగ్లాదేశ్‌కు చెందిన ఫాతిమా మురాద్ షేక్‌ను అదుపులోకి తీసుకుని విచారించడంతో ఈ నెట్‌వర్క్ ఒక్కొక్కటిగా బయటకు వచ్చింది. అందులో భాగంగానే 12 మంది నిందితులు పోలీసులకు పట్టుబడ్డారు. అందులో ఫైజల్, ముస్తఫా హైదరాబాద్‌కు వచ్చి శ్రీనివాస్ విజయ్ వద్ద నుంచి డ్రగ్ తీసికెళ్లినట్లు వెలుగులోకి వచ్చింది. ఇక్కడ తయారవుతున్న డ్రగ్‌ను ముంబైలోని డ్రగ్ పెడ్లర్లకు విక్రయించడంలో ఫైజల్, ముస్తఫాలు కీలక పాత్ర పోషించేవారు. వీరికి తోడుగా పాత నేరస్తుడైన ముస్తఫా ఖాన్ అన్ని వ్యవహారాలు చక్కబెట్టేవాడు.



## ఎస్సీ, ఎస్టీ,బీసీ వసతి గృహాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్ హర్షద్ చౌదరి

**కొడంగల్ ,సెప్టెంబర్ 09 (జనం సాక్షి) :** కొడంగల్ పట్టణ కేంద్రంలో ఎస్సీ ,బీసీ బాలికల,ఎస్టి బాలుర వసతి గృహాలను సోమవారం సాయంత్రం వికారాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ హర్షద్ చౌదరి ఆకస్మికం గా సందర్శించారు. వసతి గృహాలలోని స్టోర్ రూమ్ లలో నిలువ ఉంచిన బియ్యం బస్తాలను పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు,విద్యా అవకాశాలు,భోజన వసతి గురించి వివారాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎస్సీ బాలికల, ఎస్టీ బాలుర వసతి గృహాలను దత్తత తీసుకొని కావాల్సిన సౌకర్యాలు విద్యార్థులకు అందజేస్తానని సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎస్ సిడిఓ.వి.పండు, హాస్టల్ వార్డెన్ లు వరలక్ష్మి, నిర్మల, బాలరాజు పాల్గొన్నారు.



## ఎన్‌సిడి ప్రోగ్రాం ఆన్లైన్ నుండి ఏఎన్ఎంలకు మినహాయింపు ఇవ్వాలి

➤ 5లో..



## ముసాయిదా ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

**కొడంగల్, సెప్టెంబర్ 09 (జనం సాక్షి) :** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వార్డుల వారిగా సిద్ధం చేయబడిన ఎంపీటీసీ, జెడ్పిటిసి ఓటర్ల జాబితా నోటీసు బోర్డుపై ప్రచారించడం జరిగిందని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయా లని సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో ఉష్మశ్రీ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమావేశంలో ఓటరు జాబితాలో పేర్లు చేర్పించడం, తొలగించడం మార్పులు వంటి అంశాలపై చర్చించి రాజకీయ నాయకుల అభిప్రాయాలు తెలుసుకో వడం జరిగిందని తెలిపారు.ఓటరు జాబితా సరైనదిగా ఉండేందుకు అందరి సహకారం అవసరం అని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ జైపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ రమేష్ బాబు,సిపిఎం, నాయకులు బుస చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



5

## అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### సీపీఐ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్‌కు వినతి



5

## యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట్ , సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల కేంద్రంలో ఎస్ఆర్ ఫార్మసీ మెడికల్ షాప్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తాము ఎంచుకున్న రంగాలలో రాణించి ఇతరులకు ఉపాధిని కల్పించాలని సూచించారు. మెడికల్ షాప్ నిర్వాహకుడు జహంగీర్ షరీఫ్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్ , నాయకులు బీస కరుణాకర్ రెడ్డి , లంకాల సురేష్ రెడ్డి,వై. గిరి యాదవ్, యెన్నం శ్రీధర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, రావుల పెంటయ్య, బండెల రాజేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, కొట్టం నరేందర్ రెడ్డి , ఇబ్రహీం, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, లాయక్, బాలాజీ, అమేర్, రాఘవేందర్, అఖిల్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ఆందోళన



**జిల్లేడ్ చౌదరిగూడ సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలో రైతులకు యూరియా అందకా ఆందోళన చేపట్టారు టెక్కన్ ఇచ్చి 10 రోజు లైన యూరియా రైతులకు అందడం లేదు ఇంకా కొద్ది రోజుల్లో పంటకాలం అయిపోతుంది సరి అయిన కాలంలో యూరియా రైతులకు అందించాలని రైతులు ఆందోళన చేపట్టారు. ఏసై విజయ్,ఏఈఓ రాజేందర్ రెడ్డి అక్కడికి చేరుకొని మంగళవారం ప్రతి రైతుకు అందించేలా చూస్తామని సర్ది చేపరు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**మొయినాబాద్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఆర్థికంగా ఆరోగ్యం పట్ల ఎంతో కృషి జరుగుతుందని మొయినాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మొయినాబాద్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నగరంలోని ఏఐజి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐజి హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరంలో లివర్, రక్త పీడనం, షుగర్, బీపీ, హై టెన్షన్ ఇతర జనరల్ చెకప్ లతో పాటు ఫైబ్రో స్కానింగ్ పరీక్షలు చిత్తంగా చేసి కావాల్సిన రోగులకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కేతిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం గ్రామంలోని ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏవైనా సాధించవచ్చునని తెలిపారు. హాస్పిటల్ ద్వారా వైద్యులు దువ్వూరు నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఆనంద్ కులకర్ణిలు పాల్గొని రోగులను అన్ని విధాలుగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడంతో వారిని అభినందించారు. గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి విశేష స్పందన రావడంతో ఆసుపత్రి వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. రోగులకు కావాల్సిన మందులు ఇవ్వడం ద్వారా గ్రామస్తులు హాస్పిటల్ వైద్యులను హాస్పిటల్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# రోజువారీ ఆరోగ్యంలో రైస్ బ్రాన్ ఆయిల్ నిశ్శబ్ద విప్లవం

- ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్రశేఖర్ రెడ్డి

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** రైస్ బ్రాన్ ఆయిల్ కేవలం ఒక పదార్థం కాదు, ఇది రోజువారీ ఆరోగ్యంలో నిశ్శబ్ద విప్లవం అని ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెం ట్ పి.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గుండె ఆరోగ్యం మొత్తం ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే సహజంగా లభించే సమ్మేళనాలను అందించడం ద్వారా ఫ్రీడ మ్ రైస్ బ్రాన్ ఆయిల్ ప్రత్యేకంగా నిలుస్తుందని తె లిపారు.దీని ప్రత్యేకమైన సూత్రీకరణ దీనిని రోజు వారీ వినియోగానికి అనుకూలంగా చేస్తుందన్నారు .ముఖ్యంగా దీర్ఘకాలిక జీవనశైలిలో మార్పులు చేసుకోవాలనుకునే వారికి ఇది చక్కటి ఎంపికగా నిలుస్తుందని అన్నారు. ఇది ప్రమాదాలను తగ్గిం చడం గురించి మాత్రమే కాదని, ఇది బుద్ధిపూర్వక పోషకాహారం ద్వారా మెరుగైన జీవితాన్ని గడపడా నికి వీలు కల్పిస్తుందని అన్నారు.ప్రతి రోజూ వంట కాలలో డీప్-ఫ్రైయింగ్ తప్పనిసరి అయిన భార తీయ వంటశాలలలో, రైస్ బ్రాన్ ఆయిల్ దాని అధిక స్మోక్ పాయింట్, పోషకాలతో ప్రయోజనం, పనితీరు రెండింటినీ తెస్తుందన్నారు. కేలరీల పరంగా ఇతర నూనెలతో సమానంగా ఉన్నప్పటికీ, దా ని ఆరోగ్య ప్రయోజనాలు పరంగా మాత్రం పూర్తి తేడాను చూపుతుందని పేర్కొన్నారు. ఎందుకంటే మన వంటగదిలో చేసే చిన్న మార్పులు కూడా తరచుగా మన జీవితాల్లో అతిపెద్ద ఫలితాలను తీసుకువస్తాయని అన్నారు. పద్మ విభూషణ్ అవా ర్డుతో సత్కరించబడిన సీనియర్ గ్యాస్ట్రో ఎంటరా లజిస్ట్, ఏఐజి హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వ ర్ రెడ్డి ఆలివ్ నూనెతో పోల్చిన ఇటీవలి ఒక అధ్య యనంలో రైస్ బ్రాన్ ఆయిల్ యొక్క ప్రయోజనాల ను హైలైట్ చేశారు. ఆయన మాట్లాడుతూ రైస్ బ్రాన్ ఆయిల్‌లో అధిక స్థాయిలో గామా ఒరైజనా ల్ ఉందని, ఇది కొలెస్ట్రాల్ మరియు ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఇది టోకోట్రినాల్స్‌కు కూడా మంచి మూలం, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉన్నట్లు చూపబడిన విటమిన్ ఈ యొక్క ఒక రూపం అన్నారు. ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయ డానికి, విషాన్ని బయటకు పంపడంలో సహాయ పడుతుందని వివరిస్తూ, ఊబకాయం , దీర్ఘకాలిక వ్యాధులతో హానికరమైన బ్యాక్టీరియా ముడిపడి ఉంటుందని చెప్పారు. అందుకే హృద యాన్ని, మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, ముఖ్యంగా చిన్నప్పటి నుండే మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవటం అవసరమని అన్నారు.

# సబండ వర్గాల సంక్షేమానికి కృషి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కేశంపేట్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం సబండ వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల కేంద్రంలోని మీడియా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న పేద ప్రజల కోసం లేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. పేదలకు అత్యవసర ఆరోగ్య సేవలు అందించడానికి మండలానికి 108 వాహనాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో మండల కేంద్రంలో నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 29 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఆల్వాల్, కాకునూర్, బోదునం పల్లి గ్రామాలలో అంగన్వాడీ కేంద్ర భవనాల నిర్మాణానికి నిధులను మంజూరు చేసామన్నారు.నిర్దవెల్లి, లేమామిడి గ్రామాలలో 20 లక్షల నిధులతో విద్యుత్ మరమ్మతులు చేపట్టి ఆయా గ్రామాలలో విద్యుత్ సమస్యలను తీర్చడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ది ప్రజా పాలన అని ప్రజలందరూ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ



వీరేష్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ , నాయకులు బిస కరుణాకర్ రెడ్డి , లంకాల సురేష్ రెడ్డి , వై. గిరి యాదవ్ , యెన్నం శ్రీధర్ రెడ్డి, రావుల పెంటయ్య, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, బండెల రాజేందర్ రెడ్డి , ఇబ్రహీం , కొట్టం నరేందర్ రెడ్డి , బాలాజీ, నరసింహారెడ్డి, అమీర్ , రాఘవేందర్, భీమయ్య, అఖిల్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా మహెూత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన కల్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** హయత్ నగర్ పాత గ్రామం లోని చక్ర సహిత మహమయి రాజ రాజేశ్వరి దేవి ఆలయం వద్ద ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్ర సహిత మహమయి రాజ రాజేశ్వరి దేవి ఆలయం వద్ద దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ ఆలయానికి దాదాపు 400 సం. చరిత్ర ఉన్నదని, ఈ సంవత్సరం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు 22-09-2025 సోమవారం రోజున ప్రారంభమై 02-10-2025 గురువారం వరకు జరగనున్నాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ ఆగమయ్య యాదవ్, బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, ఆలయ అర్చకులు విశ్వేశ్వరయ్య, బిజెపి నాయకులు బొడ్డుపల్లి జనార్ధన్, ఎర్ర శ్రీకాంత్, సూర్యా నాయక్, ఆలయ కమిటీ సభ్యులు రాములు, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**యాచారం, సెప్టెంబర్ 8(జనంసాక్షి):** యాచారం మండలం నక్కర్త మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పి ఆ ర్జీ ఫౌండేషన్ అధ్యక్షులు పొద్దుటూరీ రవీందర్ గుప్తా ధర్మపత్ని (పూర్వ విద్యార్థి )ప్రొద్దుట్టురి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. హెచ్ఎం ఉదయశ్రీ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ మొక్కపల్లి స్వరూప , విశ్రాంతి ఉపాధ్యాయులు బోగ్గల పాపిరెడ్డి పూర్వ విద్యార్థి కమిటీ చైర్మన్ ఎండి గౌస్ పూర్వ విద్యార్థి బన్నీ శ్రీశైలం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తులసి రమణా చార్యులకు కాళోజీ పురస్కారం

**మల్కాజిగిరి,సెప్టెంబర్8(జనంసాక్షి):** మానవ సేవయే మాధవ సేవ గా భావించి నిత్యం మాధవ సేవా చేస్తూ సమాజ చైతన్యం కోసం సామాజిక సాంస్కృతిక సాహిత్య ఆధ్యాత్మిక సేవా రంగాల్లో కృషి చేస్తున్న అక్షర కౌముది సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యువ కవి రచయిత అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు కృషి నీ గుర్తించిన ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ జానపద సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ మహాకవుల జయంతోత్సవం పేరిట కార్యక్రమాన్ని బిర్లా ప్లాంటోరియం భాస్కర్ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వాధ్యక్షులు నందిని సిద్ధార్థ రెడ్డి పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా తులసి వెంకట రమణా చార్యులకు కాళోజీ పురస్కారం అందించారు.ఈ సందర్భంగా పురస్కార గ్రహీత తులసి వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ, భగవంతుని అనుగ్రహం వల్ల తల్లి తండ్రుల దీవెన వల్ల ఈరోజు ఇలాంటి పనులు చేసే అవకాశం వచ్చింది.సమాజం కోసం ఏదో ఒకటి చెయ్యాలి అనే సంకల్పం తో అక్షర కౌముది సంస్థ ను స్థాపించి వివిధ రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో ఆనంద దాయకం.ఈరోజు ఈ అవార్డు వల్ల ఇంకా నాపై ఎన్నో భాద్యతలను పెట్టింది.అందరి సహాయ సహకారాలు వల్ల మరెన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వర రావు, ప్రముఖ కవులు ఎన్వీ రఘువీర్ ప్రతాప్, భీంపల్లి శ్రీకాంత్, సుతారం వెంకట నారాయణ, సురేంద్ర, అయ్యల సోమయాజులు తదితర కవులు కళాకారులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత ముగా ఎదగాలి

### పిఏసిఎస్ మాజీ చైర్మన్ పాటి జగన్మోహన్ రెడ్డి



**మొయినాబాద్ సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ దాతల కృషి విద్యార్థుల అభివృద్ధి కోసం అందరం పాటుపడవలసిన అవసరం ఎంతైనా ఉందని మొయినాబాద్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ పాటి జగన్మోహన్ రెడ్డి అన్నారు. సోమారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్ద మంగళారం ప్రాథమిక పాఠశాలలో 150 మంది విద్యార్థులకు పాటి జగన్మోహన్ రెడ్డి సొంత డబ్బులతో విద్యార్థులందరికీ షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శోభా రాణి ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ అందజేశారు. పాటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్ని రకాలుగా తమ వంతు ప్రోత్సాహం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అడిగిన వెంటనే అందుకు కృషి చేస్తానని పాఠశాల అభివృద్ధి తోనే విద్యార్థుల విద్యాభివృద్ధి జరుగుతుందని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల కృషి ఉండాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులు బడికి వెళ్లి వచ్చిన తర్వాత ఎలా చదువుతున్నారు. అనే కోణంలో విద్యార్థులను చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో డోజర్ సాయంతో పిచ్చి మొక్కలు గుంతలను పూడ్చి శుభ్రం చేయించారు. దీంతో విద్యార్థులు ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు ఉమాదేవి, అలివేలు, బిబి అజ్రా, గ్రామస్తులు వీరారెడ్డి, ఓం రెడ్డి, రాజేందర్ రెడ్డి, శంకర్, మల్లేష్, నిజాం, జనార్దన్ రెడ్డి, నరసింహ, ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంతల మయమైన రోడ్లను బాగుపరచండి

### – ప్రజావాణిలో సిపిఐ నాయకుల డిమాండ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** వర్షాకాలంలో గుంతలమైన రోడ్లను వెంటనే బాగు పరచాలని మేడ్చల్ జిల్లా సిపిఐ పార్టీ పిలుపు మేరకు సోమవారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేసు రత్నము లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సర్కిల్ పరిధిలోని రోడ్లు పాడైపోయాయని పూర్తిగా గుంతల మయంగా మారాయి అన్నారు. ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. జగద్గిరిగుట్ట ప్రాంతంలో డంపింగ్ యార్డ్ వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా డంపింగ్ రోడ్డు పైన చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో మురుగునీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఒకవేళ సమస్యలను పరిష్కరించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలో ప్రారంభిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి లు సదానంద్, సాయిలు, వీరస్వామి, సహదేవరెడ్డి, కే వెంకటేష్, మండల నాయకులు దుర్గయ్య, యాదయ్య, ఇమామ్, ప్రభాకర్, శ్రీనివాస్ చారి, జంబు, ఆశప్ప, రాజ్ కుమార్, యాదగిరి, పూర్ణ చందర్ పాల్గొన్నారు.

# దొంగలను పట్టుకొని పోలీసులకు అప్పగించిన అంబేద్కర్ నగర్ వాసులు

- కొందరిని మందలించి వదిలేసిన మేడిపల్లి పోలీసులు
- బైక్ లపై వచ్చి కాలనీలో హల్చల్ చేస్తూ బెదిరింపులు



**బోడుప్పల్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** దొంగతనాలకు పాల్పడుతున్న తల్లీకొడుకును స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి మేడిపల్లి పోలీసులకు అప్పగించిన ఘటన ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని అంబేద్కర్ నగర్ ఫేస్ -3లో చోటు చేసుకుంది. గణపతి నిమజ్జనం కోసం వెళ్లిన కాలనీవాసులు చిలుకానగర్ ప్రాంతానికి చెందిన తల్లీకొడుకుతో పాటు అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన ప్రశాంత్ కుటుంబం కలిసి చుట్టూ ప్రక్కల కాలనీలో దొంగతనాలకు పాల్పడ్డారు. ఆదివారం కూడ అంబేద్కర్ నగర్ కాలనీలో మరలా దొంగతనం చేయడానికి యత్నించడంతో గమనించిన కాలనీవాసులు వారిని పట్టుకొని మేడిపల్లి పోలీసులకు అప్పగించారు. విచారించిన పోలీసులు ఒకరిపై కేసు నమోదు చేసి మిగతా వారిని వదిలిపెట్టడంతో కాలనీ మొత్తాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సోమవారం కాలనీవాసులు లిఖిత పూర్వకంగా బెదిరింపులకు పాల్పడ్డ వారిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. ప్రశాంత్ తండ్రి కాలనీలో తిరుగుతూ మా వాళ్లను పట్టించిన వారిని వదలనని సంపుతానానంటు పెద్దపెద్దగా అరుస్తు పిల్లలను మహిళలను బెదిరింపులకు పాల్పడుతున్నాడు. బైక్ లపై మరి కొందరు యువకులు కాలనీలో చక్కర్లు కొడుతూ మీ అందరి అంతు చూస్తా మనడం మా కుటుంబాలకు వారితో ప్రాణహాని ఉంది కాబట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో అంబేద్కర్ నగర్ ఫేస్ 3 అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

### శేరిగూడ ప్రాథమిక పాఠశాలలో

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 8(జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శేరిగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను హెచ్ఎం రాపోలు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ జిహెచ్ఎం కాల శ్రీనివాస్ , ఉపాధ్యాయులు జ్యోతి, రజిని, మల్లేష్, ఆంజనేయులు సార్ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# 16 నుంచి హెచ్ఐసీసీలో ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-25

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** ఈనెల 16 నుంచి 18 వరకు నగరంలోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ)లో భారత దేశంలోనే అతిపెద్ద ఇంధన సామర్థ్యంపై సమావేశం 24వ ఇంధన సామర్థ్యం సమ్మిట్-25ను నిర్వహించనున్నట్లు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ) ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతో ఐది హైదరాబాద్‌లోని సీఐఐ సోహ్రాబ్జీ గోద్రేజ్ గ్రీన్ బిజి నెస్ సెంటర్(సీఐఐ, జీబీసీ) యొక్క ప్రధాన కార్యక్రమం అన్నారు. ఐది ఇంధన సామర్థ్యం పద్ధతులను ముందుకు తీసుకెళ్లడానికి భారత్ తోపాటు విదేశా ల నుండి ప్రధాన పరిశ్రమ సంఘాలు, ప్రముఖ సంస్థలతో పాటు పరిశ్రమ నిపుణులు, నాయకులు, ప్రభుత్వం, విద్యావేత్తలు కలిసి ఒక ప్రధాన సమా వేశం అన్నారు. ఈ సమ్మిట్ 2,500 కు పైగా ప్రతిని ధులను ఒకచోట చేర్చి 100 కు పైగా ప్రముఖ వక్త లతో 18 కి పైగా పరిశ్రమ రంగాలను కవర్ చేస్తుం దన్నారు.

# పెట్రోల్ బాటిల్ తో సబ్ స్టేషన్‌లో మాజీ ఉప సర్పంచ్



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 8(జనంసాక్షి):** మంచాల మండలం విద్యుత్ కేంద్రంలో జాపాలకు చెందిన మాజీ ఉపసర్పంచ్ మల్లప్ప తన పొలంలో విద్యుత్ అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా స్తంభాలను పాతారని గత మూడు రోజుల క్రితం మంచాల విద్యుత్ ఏఈ బాజీ సింగ్ కి ఫిర్యాదు చేశారు. మూడు రోజులుగా ఏ ఈ స్పందించట్లేదని సబ్ స్టేషన్లో నిరసనకు దిగారు. స్తంభాలను తొలగించకపోతే పెట్రోల్ బాటిల్ తో నిరసన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ తో కుమ్మక్కై తన పొలంలో స్తంభాలు పాతాడని ఆరోపిస్తున్నాడు. పోలీసుల రాకతో సమస్య తాత్కాలికంగా సర్దుమనిగింది. మంగళవారం తీసివేస్తానని ఏ.ఈ బాజీ సింగ్ అన్నారు.

# నేడు, రేపు కుత్బుల్లాపూర్ కు నీటి సరఫరా బంద్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** గోదావరి ఫేస్ వన్ ప్రాజెక్టు పైప్ లైన్ మర్మతుల కారణంగా ఈ నెల 9 10వ తేదీ ల లో కుత్బుల్లాపూర్ లో తాగునీటి సరఫరా నిలిపివేయబడుతున్నట్లు వాటర్ వర్క్స్ జిఎం మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. ముర్మూర్, మల్లారం, కొండపాక పంపింగ్ స్టేషన్లో వద్ద పంపింగ్ మెయిన్ పైప్ లైన్ లో రిపేరింగ్ పనుల వలన సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 6 గంటల నుండి పదవ తేదీ ఉదయము 11 గంటల వరకు నీటి సరఫరా నిలిచిపోయినట్లు ఆమె వెల్లడించారు. దీని కారణంగా జగద్గిరిగుట్ట, షాపూర్ నగర్, సూరారం, జీడిమెట్ల, అల్వాల్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీలు, బల్క్ సప్లై వినియోగదారులు తాగినీటి సరఫరాను పొందలేరని తెలిపారు. తాగునీటి వినియోగదారులు ముందస్తుగా ఈ సమాచారాన్ని గమనించి సహకరించాలని ఆమె కోరారు. 11వ తేదీ సాయంత్రం వరకు నీటి సరఫరాను పునరుద్ధరించే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

# ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల ఓటింగ్ లిస్ట్ పై రాజకీయ నాయకులతో సమావేశం



**మర్పల్లి సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో రెండవ సాధారణ ఎన్నికలపై సమావేశమును నిర్వహించామని ఎంపీడీవో జయ రాం తెలిపారు. ఈ సమావేశము నందు మండలంలోని పలు రాజకీయ పార్టీల అధ్యక్షులు పాల్గొన్నారు అని తెలిపారు. సమావేశంలో చర్చించిన అంశాలు తేదీ.6 సెప్టెంబర్ 2024 నాడు మండల పరిషత్ కార్యాల యలో డిస్ప్లే చేసిన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల వివరాలను డిస్ప్లే చేసామన్నారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ శ్రీనివాస్, కార్యాలయ పర్యవేక్షకులు కృష్ణారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాచన్న పాల్గొన్నారు.

## ప్రపంచ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు సన్మానం చేసిన చికిలే మధుబాబు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని గాజుల రామారం డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్ చికెలే మధుబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బృందాన్ని ఆయన సన్మానించారు. అనంతరం మధుబాబు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు మన దేశ అక్షరాస్యత కేవలం 18 శాత మేనని నేడు దేశ అక్షరాస్యత 74 శాతానికి చేరుకుందన్నారు. పేదరికం నిర్మూలించ బడాలన్న, సమాజంలో గౌరవం పొందాలన్నా అక్షరాస్యత ఒకటే మార్గం అన్నారు. విద్యను అందిస్తున్న గురువులను సన్మానించుకోవడం మన ధర్మంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎల్లయ్య, సూర్యం, వాలంటీర్ టీచర్ భాగ్య, అమర్‌కాంబ్లే, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువు ఉపాధ్యాయుడే



**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఏకైక గురువు ఉపాధ్యాయులే అని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి రెడ్డి లు అన్నారు. సోమవారం మణికొండ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, బీరప్ప, రవికాంత్ రెడ్డి, శ్రవణ్, ఏర్పుల కుమార్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## దేవర యంజాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన స్థానికులు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 5న పాఠశాలలకు సెలవు ఉండటంతో సోమవారం రోజు కార్యక్రమాలు నిర్వహిం చబడ్డాయి.ఈ సందర్భంగా డా.రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి.పుర ప్రముఖులు బెజగం ఆనంద్ రావు,డాక్టర్ సింగం రామ రావు,డాక్టర్ ప్రహ్లాద్, చింతల శ్రీనివాస్ రెడ్డి,రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయు లు బాలేశ్ ని,కల్యాణిని మరియు పాఠశాలల్లో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.వారి విద్యా సేవను ప్రశంసిస్తూ భవిష్యత్ తరాల ఆవిర్భా వానికి ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన గణిత ఉపాధ్యాయుడు నారెడ్డి హరికృష్ణ రెడ్డి ని కూడా శాలువలతో సత్కరించి,జ్ఞాపికలు అందజేసి వారి విద్యా సేవలను గుర్తించారు.ఆయన విద్యారంగంలో చేసిన కృషి ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# దేవుడి దీపంతో ఇంటికి నిప్పు

- స్వల్ప అగ్ని ప్రమాదం తప్పిన ముప్పు
- ఆర్.వి ఫౌండేషన్ ద్వారా 50 కిలోల బియ్యం అందజేత
- భగత్ సింగ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేసిన రవి

**బోడుప్పల్ (జనంసాక్షి):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొదటి డివిజన్ భగత్ సింగ్ కాలనీలో నివసించే ఓ కుటుంబం ఇంట్లో దేవుడికి వెలిగించిన దీపం కారణంగానే మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం జరిగింది.వెంటనే చుట్టుపక్కల వాళ్ళు గమనించి మంటలు ఆర్పడంతో బారీ ప్రమాదం తప్పింది.దీంతో గుడిసెలో ఉన్న కొన్ని నిత్యవసర సరుకులు పాక్షికంగా కాలిపోయాయి.విషయం తెలుసుకున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణాలను తెలుసుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్.వి ఫౌండేషన్ ద్వారా తక్షణసాయంగా బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని తుంగతుర్తి రవి అందించి తన ఉదారతను చాటుకున్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ భగత్ సింగ్ కాలనీలో



కాలనీలో మంచినీటి సమస్య,డ్రైనేజీ వ్యవస్థసరిగ్గా లేక వీధి దీపాలు లేకపోవడం పనిచేయడం లేదని కాలనీవాసులు సమస్యలు చెప్పిన వెంటనే తుంగతుర్తి రవి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి భగత్ సింగ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం.డి మజార్,బర్రె నాగరాజు,కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్ రావు ఆశయాలను కొనసాగించాలి

- ట్రస్ట్ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడలిసిన బాధ్యత ప్రజలపై ఉన్నది
- బీసీ కమిషన్ సభ్యులు మాజీ శుభ ప్రద్ పటేల్

**తాండూరు సెప్టెంబర్ 8(జనంసాక్షి):** దివంగత నేత మాజీ మంత్రి మాణిక్ రావు 9వ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి శశి ప్రభా , ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్న రెడ్డితో తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మాజీ సభ్యులు నూలి శుభ ప్రద్ పటేల్ కలసి తాండూర్ లోని మాణిక్ రావు విగ్రహానికి ఎ వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ సభ్యులు మాజీ శుభ ప్రద్ పటేల్ మాట్లాడుతూ 1969 లో తెలంగాణ ఉద్యమం లో క్రియాశీలా పాత్ర వహించి తాండూర్ పాంత్రంలో బహుజన నాయకుడిగా రాష్ట్ర మంత్రిగా అనేక సేవలు అందించారు. తాండూర్ ప్రజలకోసం పీపుల్స్ కాలేజీ ని స్థాపించారని, అయన ఆశయ సాధనకు తాండూర్ ప్రజలు కంకణబద్దులు కావాలని అయన పిలుపునిచ్చారు. ట్రస్ట్ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడలిసిన భాధ్యత తాండూర్ ప్రజలపైన ఉన్నదని అయన తెలిపారు. ఈ కార్యక్రమనికి



నాయకులు మాజీ మునిసిపల్ ఛైర్పర్సన్ స్వప్న పరిమళ, డీసీసీబీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి , రాంరెడ్డి , సుభాన్ రెడ్డి , రఘు , రామకృష్ణ శుభ ప్రద్ పటేల్ ట్రస్ట్ సభ్యులు భాను , సాయి , మనోహర్ నరేష్ గౌడ్ , మల్లేష్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి మాణిక్ రవు సేవలు మరువలేనివి

- ట్రస్ట్ భూములను కాపాడుకుందాం....
- విద్యాసంస్థలను నెలకొల్పి విద్యను అందిస్తాం.
- ప్రొఫెసర్ శశి ప్రభ మాణిక్ రవు.



**తాండూర్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** స్వర్గీయ మాజీ మంత్రి మాణిక్ రావు సేవలు మరువలేని వని ఆయన భార్య ప్రొఫెసర్ శశి ప్రభ పేర్కొన్నారు. సోమవారం మాణిక్ రావు 9వ వర్ధంతి సందర్భంగా సతీమణి శశి ప్రభ, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి తో కలసి తాండూరులోని మాణిక్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాణిక్ రావు ఆనాడు నిరుపేద విద్యార్థులకు విద్యనందించాలన్న సదుద్దేశంతో విద్యా వికాస్ సమితి ట్రస్ట్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ట్రస్టు భూములను కాపాడుకునేందుకు కోర్టులో పోరాటం చేస్తున్నామని విజయం తమకే వరిస్తుందని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించేందుకు ఇక్కడ విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. తాండూర్ పాంత్రంలో ఎనలేని సేవలు అందించాలని రాష్ట్ర మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సేవలు అందించారని అన్నారు. ప్రజలకోసం పీపుల్స్ కాలేజీ ని స్థాపించారని, అయన ఆశయ సాధనకు తాండూర్ ప్రజలు ఏకమై ట్రస్ట్ భూమి అన్యాక్రాంతం కాకుండా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ సప్న, డీసీసీబీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి , రాంరెడ్డి , సుభాన్ రెడ్డి , రఘు , శ్రేణులు పాల్గొన్నారు.

## జెడ్ పిటిసి కళాశాల మర్పల్లిలో ఎఫ్ఎల్ఎన్‌టిఎల్ఎం మేళా





**మర్పల్లి సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** ఉపాధ్యాయులు బోధనోపకరణాలతో బోధించే విద్య విద్యార్థులను ఆకర్షిస్తుందని మండల విద్యాధికారి అంజిల య్య అన్నారు. మర్పల్లి మండల కేంద్రంలోని జెడ్ పిటిసి కళాశాలలో సోమవారం ఎఫ్ఎల్ఎన్‌టిఎల్ఎం మేళాను నిర్వహించారు. మండలం లోనీ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో తయారుచేసిన పరికరాలను బోధనోపకరణాల మేళాకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అంజిలయ్య మాట్లాడుతూ బోధనోపకర ణాలతో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తే విద్యార్థుల దృష్టి వాటిపైనే ఉంటుందని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా విద్యా బోధన చేయాలని, ఆయా పాఠశాలల నుండి తీసుకువచ్చిన బోధనోపకరణాలను ప్రదర్శనలో న్యాయ నిర్ణయితలతో కొన్నిటిని ఎంపిక చేసి వారికి ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేదవ్రత్, కృష్ణయ్య, జ్యోత్స్న, ప్రసన్న, సూర్యప్రకాష్, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లంబాడులపై ఎమ్మెల్యేల అసత్య ప్రచారం

- పార్టీ నుంచి సస్పెన్షన్ చేయాలి: లంబాడి హక్కుల పోరాట సమితి

**మోమిన్‌పేట్, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండలంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. గోర్ సేన లంబాడి హక్కుల పోరాట సమితి, బంజారా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడారు. బంజారా లంబాడులు సింధు నాగరికత కాలం నుంచే ఈ దేశ మొదటి నివాసులు. భారత స్వాతంత్ర్యానికి ముందే గిరిజనులుగా గుర్తింపు పొందారు. 1871లో బ్రిటిష్ పాలకులు బంజారాలను క్రిమినల్ ట్రైబ్స్ జాబితాలో చేర్చారు. 1931లో నిజాం రాజులు చేపట్టిన కులగణనలో బంజారా లంబాడులను గిరిజనుల పట్టికలో చూపించారు. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పడినప్పుడు ఆంధ్ర ప్రాంతంలోని లంబాడులు, సుగాలిలను భారత పార్లమెంట్ ఉభయసభల ఆమోదంతో 'ది షెడ్యూల్డ్ కాస్ట్స్ అండ్ ది షెడ్యూల్డ్ ట్రైబ్స్ లిస్ట్ ఆర్డర్ 1956' ప్రకారం గిరిజనులుగా గుర్తించి, గిరిజన జాబితాలో సీరియల్ నంబర్ 19గా చేర్చారు.

అయితే, ఒకే రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన గిరిజన లంబాడులను సుమారు 25 సంవత్సరాలు గిరిజన జాబితాలో చేర్చకపోవడం అప్పటి కాంగ్రెస్ పార్టీ చేసిన ఘోరమైన అన్యాయమని గోవింద్ నాయక్ అన్నారు. 1969లో చందా అధ్యక్షతన వేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్ ఆధారంగా నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం, పార్లమెంట్ ఉభయసభల ఆమోదంతో 'ది షెడ్యూల్డ్ కాస్ట్స్ అండ్ ది షెడ్యూల్డ్ ట్రైబ్స్ (సవరణ) యాక్ట్ 1976' (యాక్ట్ నెం. 108 1976) చట్టం చేసి, తెలంగాణ ప్రాంత లంబాడులను గిరిజన జాబితాలో సీరియల్ నంబర్ 29గా చేర్చారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత శాసనసభ ఎన్నికల్లో లంబాడుల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అనేక సభల్లో ప్రకటించారు. కానీ, 2017లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో హింసాత్మక ఘటనకు పాల్పడిన సోయం బాబురావు, తెల్లం వెంకట్రావులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. లంబాడులను గిరిజన జాబితా నుంచి తొలగించాలని రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఆదేశాల ప్రకారమే జరిగిందా? దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లంబాడులకు సమాధానం చెప్పాలని గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు. దీనిపై బీఆర్ఎస్, బీజేపీల వైఖరి కూడా ఏమిటి? సమాధానం చెప్పాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గోర్ సేన వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామావత్ నవీన్ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ దోమ మండల కార్యదర్శి మూడవత్ రవీందర్, చిట్టంపల్లి తండా మాజీ సర్పంచ్ కాశీరాం నాయక్, వడిత్యా రవీందర్ నాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, టేకులపల్లి మాజీ సర్పంచ్ దీప్లా నాయక్, గోపాల్ నాయక్, గుడుపల్లి గణపతి నాయక్, లచ్చనాయక్ తండా, చందర్ నాయక్, కాస్లాబది తండా రాజు నాయక్, బన్సీలాల్ నాయక్, విద్యార్థులు, మోమిన్‌పేట మండల తండల పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్

కాప్రా , సెప్టెంబర్ 9 (జనం సాక్షి ) : జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలపై కాప్రా సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల ప్రశాంతంగా మరియు సాఫల్యంగా పూర్తైన వినాయక నిమజ్జన ప్రశాంత వాతావరణం లో నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేసినందుకు అధికారులను ఆమె అభినందించారు. డివిజన్‌లో ఇంకా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ముఖ్యంగా రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పరిశుభ్రత చేయాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆగిపోయిన పనులను వెంటనే పునఃప్రారంభించి, పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సౌకర్యాల కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. ఈ సమావేశంలో డి.ఈ. డి. బాలకృష్ణ , ఏ.ఈ. అభిషేక్ , సంబంధిత విభాగాల సిబ్బంది ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.

**సీపీఐ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్‌కు వినతి**

**కాప్రా, సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :** ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు అనేక కాలనీలలో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. జగన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో నగర వ్యాప్తంగా అకాలంగా కురిసిన వర్షాల కారణంగా అనేక కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పూర్తి స్థాయిలో దెబ్బతిన్నాయని వారు అన్నారు.ఈ సమస్యల వలన అక్కడ నివసిస్తున్న ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదే విధంగా కుషాయిగూడ,జమ్మిగడ్డ, హెచ్ బీ కాలనీ, అశోక్ నగర్, మల్లాపూర్,మర్రిగూడా,నాచారం, బాబానగర్ తదితర కాలనీలలో ఈ సమస్యలు ఉన్నాయని, త్వరితగతిన ఆయా శాఖల అధికారులు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఆదే విధంగా చిన్నపాటి వర్షాలకే రోడ్లు పెచ్చులూడి అధ్వాన్న స్థితికి చేరాయని వీటికి ప్రధాన కారణం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం అని వారు ధ్వజమెత్తారు. రోడ్ల నిర్మాణం టెండర్ల ద్వారా పొంది,కనీసం ఐదు నుండి ఏడు సంవత్సరాలకు గ్యారెంటీగా ఉండాల్సిన రోడ్లు, పూర్తి స్థాయిలో నాణ్యత లేకుండా వేస్తున్నారని, ఇలా నిర్లక్ష్య పూరిత కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని సీపీఐ డిమాండ్ చేస్తున్నదన్నారు. విద్యుత్ స్తంభాలు కూడా కొన్ని ప్రాంతాల్లో పక్కకు ఒరిగాయని వీటిని కూడా యదాస్థితికి చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. ధర్మేంద్ర, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్,సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా,కృపాకర్,రజనీ, శ్రీనివాస్, యాకూబ్, బంగారయ్య,విజయ్, సుదర్శన్, సాయిలు పాల్గొన్నారు.

## నర్సిములు త్వరగా కోలుకొని ప్రజా సేవలో కొనసాగాలి

**బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభ ప్రద్ పటేల్**



**తాండూరు సెప్టెంబర్ 8(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నర్సిములు త్వరగా కోలుకొని ప్రజా సేవలో కొనసాగాలని బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభ ప్రద్ పటేల్ ఆకాంక్షించా రు. ఇటీవల మోకాలు గాయానికి శస్త్రచికిత్స చేసుకున్న మాజీ ఎంపీటీసీ లొంక నర్సిములు ముదిరాజ్ ని సోమవారం బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభ ప్రద్ పటేల్ అయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. నర్సిములు త్వరగా కోలుకొని ప్రజా సేవలో కొనసాగాలని శుభ ప్రద్ పటేల్ కోరారు, బీసీ జేఏసీ నాయకులు భాను, నరేష్ గౌడ్, సాయి , మనోహర్ తదితరులు ఉన్నారు.

# గణేషు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన జై భవాని యూత్



**ఘట్కేసర్ సెప్టెంబర్,8 (జనం సాక్షి):** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో జై భవాని యూత్ ఆధ్వర్యంలో నాలుగో సంవత్సరం ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులుగా యువ నాయకులు సామల సందీప్ రెడ్డి, శివ నాయక్ , వై.అజయ్ జాదవ్ విచ్చేసి యూత్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు సమాజాన్ని ఏకతాటిపైకి తేవడంలో దోహదపడతాయి" అని పేర్కొన్నారు. జై భవాని యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించబడ్డాయి. లడ్డు వేలం పాటలో మొదటి లడ్డు మనీష్ రూ. 41,000 లకు, రెండో లడ్డు శ్రీనివాస్ రూ. 31,000 ల కి, 3వ లడ్డు రూ.31,000, 4వ లడ్డు కృష్ణ గౌడ్ రూ. 12000 ల కీ వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ ఉత్సవాలను నిర్వహించిన జై భవాని యూత్ ప్రెసిడెంట్ భార్గవ్, లక్కకుల మహేందర్, నరేష్, చరణ్ ,శివ సాయి, నవీన్, కరుణాకర్, బద్రి, గణేష్, మదన్ కుమార్, అక్షిత్ ఉదయ్, ఇమ్మానుయేల్, మనీష్, సాయి, అనిల్, వంశీ తదితర నాయకులు, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ ఉత్సవాలను విజయవంతం చేసారు.



## అక్షరాస్య శాతాన్ని పెంచవలసిన బాధ్యత మనందరి

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేష్ బాబు**

**హయత్ నగర్, (జనం సాక్షి) :** సెప్టెంబర్ 8న ప్రపంచ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని హయత్ నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో "ప్రపంచ అక్షరాస్యత దినోత్సవాన్ని" కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ అక్షరాస్యత రేటు 86%గా ఉందని, భారతదేశ అక్షరాస్యత రేటు 80.2%గా, తెలంగాణ రాష్ట్ర అక్షరాస్యత రేటు 66% గా ఉందని వారు తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో అక్షరాస్యత రేటును పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలియజేశారు. విద్యార్థులు అందరూ బాధ్యతగా తమ చుట్టు పక్కల ఉన్నటువంటి నిరక్షరాస్యులకు విద్యను బోధించడం ద్వారా అక్షరాస్యత రేటును పెంచవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ డడాక్టర్ బి.నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఇ. యాదగిరి రెడ్డి, డాక్టర్ ఎస్. శారదా దేవి, అధ్యాప కులు డాక్టర్ అపర్ణ చతుర్వేది, డాక్టర్ విజయ లక్ష్మి, డాక్టర్ వెంకట లక్ష్మి, డి. రమాదేవి, మల్లేశం, బాల, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్‌సిడి ప్రోగ్రాం ఆన్లైన్ నుండి ఏఎన్ఎంలకు మినహాయింపు ఇవ్వాలి

**బొంరాస్ పేట, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఏఎన్ఎంలు తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపుమేరకు ఎన్.సి.డి ప్రోగ్రాం ఆన్లైన్ నుండి ఏఎన్ఎం లకు మినహాయింపు ఇవ్వాలని మండల వైద్యాధికారి హేమంత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ ఇప్పటికే ఒకవైపు ఫీల్డ్ వర్క్ తో పాటు మరోవైపు ఆన్లైన్ పనులు చేయలేకపోతున్నామన్నారు.రోజుకు 10 నుండి 12 గంటల పాటు విధులు నిర్వహించాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు పుష్పలత, శ్రీలత, హైమవతి, అంజలి, లీలావతి, రాములమ్మ, పద్మవతి, కవిత తదితరులు ఉన్నారు.

## చందానగర్ గ్రామంలో భారతీయ కిసాన్ సంగ్ జెండా ఆవిష్కరణ



**మొయినాబాద్ సెప్టెంబర్ 8 జనంసాక్షి :** మొయినాబాద్ మండల పరిధిలోని చందానగర్ గ్రామంలో భారతీయ కిసాన్ సాంగ్ అధ్యక్షుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ మాధవ్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ కిసాన్ సంగ్ విధి విధానాలను రైతులకు వివరించారు. అలాగే అధిక వర్షపాతంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఫసల్ బీమా అందించాలని, పంటలకు లాభసాటి ధరను అందించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా భారతీయ కిసాన్ సంగ్ జెండా ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. జాతి గోవులను పోషిస్తున్నటువంటి రైతు దంపతులను సిహెచ్. నరసింహారెడ్డి, కే.యాదయ్య, సిహెచ్ లక్ష్మయ్య, కే.ప్రకాష్ గౌడ్, భారతి కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిహెచ్.లక్ష్మయ్య, మురళి, గ్రామ రైతులు, పెద్దలు కే.కృష్ణ, సిహెచ్. నరసింహారెడ్డి, కే.యాదయ్య, సిహెచ్. లక్ష్మయ్య, కె ప్రకాష్ గౌడ్, అనంతరెడ్డి,నరసింహారెడ్డి, సిహెచ్. నవీన్, రవి, కే.సత్తయ్య, బి.మహేందర్ రెడ్డి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** విఘ్నాలకు అధిపతి, ఆదిదేవుడు అయిన గణపతి దేవుని ఆశీస్సులు శేరిలింగంపల్లి సహా రాష్ట్ర ప్రజలపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో వెలసిల్లాలని శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎస్. రమణ పేర్కొన్నారు. గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని కొండాపూర్ డివిజన్ శ్రీ రాజరాజేశ్వర నగర్ కాలనీ 60 ఫీట్ల రోడ్డులో శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నిమజ్జన కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలంపాటను రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. తీవ్ర పోటీ నడుమ ప్రధాన లడ్డూను హర్షవర్ధన్ 5 లక్షల 51 వేల రూపాయలకు కైవసం చేసుకోగా, రెండవ లడ్డును అంతే స్థాయిలో జరిగిన పోటీలో పలువురు పాల్గొనగా వల్లపు విశ్వేశ్వర్ రావు 2 లక్షల 90 వేల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లడ్డూలను సొంతం చేసుకున్న హర్షవర్ధన్, విశ్వేశ్వర్ రావు లను శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, అధ్యక్షులు రమణ ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాన్ని వారికి అందజేశారు.



## భూమిలో వాటా కావాలని టవర్ ఎక్కి ఒకవ్యక్తి హల్చల్

**మర్పల్లి సెప్టెంబర్ 08(జనంసాక్షి)**

భూమి వాటా కావాలంటూ ఒక వ్యక్తి ఎక్కాడు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పరిధిలోని సిరిపురం గ్రామంలో జరిగింది. మండలంలోని వీర్లపల్లి గ్రామానికి చెందిన వడ్ల కాశీనాథ్ అనే వ్యక్తి మా పెద్దల భూమిలో వాటా కావాలంటూ సిరిపురంలో టవర్ ఎక్కాడు. సమాచారం తెలుసుకున్న తహసిల్దార్ పురుషోత్తం, ఎస్సై అబ్దుల్ రవూఫ్ లు సిరిపురం గ్రామానికి చేరుకొని జరిగిన సంఘటన గురించి వికారాబాద్ ఆర్డీవో తో ఫోన్లో మాట్లాడారు. భూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో కాశీనాథ్ కిందికి క్షేమంగా దిగిరావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



# సిబ్బంది తీరు మార్చుకోరా...

- దోమ మండల కేంద్రంలో పట్టించుకోని బ్యాంకు అధికారులు
- ఖాతా దారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న క్యాషియర్
- చోద్యం చూస్తున్న బ్యాంకు మేనేజర్
- దోమ మండల బిసి సంక్షేమ అధ్యక్షులు గోవర్ధన్ ముదిరాజ్

**దోమ సెప్టెంబర్ 08 జనం సాక్షి :**

దోమ మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియాలో సిబ్బంది ఇప్పటికైనా తమ తీరు మార్చుకోరా అని దోమ మండల బిసి సంక్షేమ అధ్యక్షులు గోవర్ధన్ ముదిరాజ్ మండిపడ్డారు. గోవర్ధన్ మాట్లాడుతూ సోమవారం ఖాతాదారు లు బ్యాంక్ కు వెళ్లగా ఉదయం నుండే సర్వర్ రావడం లేదనే సాకుతో కాలాయాపన చేస్తున్నారని, సర్వర్ రావడం లేదంటే బ్యాంక్ ఎందుకు తెరచారని, బయట బోర్డు పెట్టాలని గోవర్ధన్ ప్రశ్నించగా సంభంధిత క్యాషియర్ అతి ఉత్సాహంతో మేనేజర్ సమక్షంలో ఖాతాదారులతో బోర్డు మేము పెట్టమని, మీ దిక్కున్న చోట చెప్పుకోమని దుర్భాషలాడు తున్నాడని, ఇంకో వింత విషయం ఏమిటంటే బ్యాంకు మేనేజర్ ముందున్న తమ సిబ్బందిని మందలించ లేకపోతున్నాడని, పైఅధికారులు వెంటనే స్పందించి మండల కేంద్రంలో ఖాతాదారుల నిమిత్తమై పని చేసే సిబ్బందిని నియమించాలని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేశారు

# మేడ్చల్ కలెక్టరేట్‌లో పింఛన్‌దారుల ధర్నా

- మద్ధతు ప్రకటించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి

**ఘట్కేసర్ సెప్టెంబర్,08 (జనం సాక్షి) :**

ప్రభుత్వాలు, పాలకులు మారిన అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువుల, ఒంటరి మహిళా గీత, బీడీ కార్మికులు, ఇతర 11 రకాల పింఛందారుల ధారుల పింఛన్లు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం మాయనేపీస్తో లో హామీ పత్రం ఇచ్చింది. ఇస్తామన్న ఆసరా పెన్షన్ లు మంజూరు చేయకపోవడం ప్రభుత్వాల కుటిల నీతికి నిదర్శనం అని విమర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పింఛన్ ధారుల ధర్నాకు ఏనుగు సుదర్శన్ రెడ్డి మద్దతు ప్రకటించారు. సోమవారం ఎమ్మార్పీఎస్, విహెచ్‌పి ఎస్‌ఆధ్వర్యంలో అర్హులైన వారికి ఆసరా పింఛన్లను పెంచి, కొత్త పింఛన్లను వెంటానే మంజూరు చేయాలనీ మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఈ వర్గాల ప్రజలు కేవలం ఓట్లు వేసే మరబొమ్మలుగా పరిగణిస్తున్నగత బారాస ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వారికి మొండి చెయ్యి



చూపడం మీకు తగదని, ఇప్పటికైనా వెంటనే వృద్ధులు వికలాంగులు, వితంతువుల అన్నీ రకాలపెన్షన్ ను పెంచి,కొత్త పింఛన్లను వెంటానే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం పింఛన్లను వెంటనే పెంచలంటూ.. కలెక్టర్ కు నివేదికను అందజేసారు.ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యాక్షులు వినయ్, ఇంచార్జి మొరిగాడి నర్సిమ్మగౌడ్, ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ, నాయకులు రాంచందర్ మాదిగ, లక్ష్మణ్ మాదిగ, మేడ్చల్ నియోజక వర్గ ఇంచార్జి డా. మొక్క ఉపేందర్ గౌడ్, గడ్డం అంజయ్య,రాగం పద్మ తాడితారా నాయకులు పాల్గొన్నారు.

## దుద్యాలలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

**బొంరాస్ పేట, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని దుద్యాల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం దుద్యాల ప్రధాన చౌరస్తాలో ఎంఈఓ విజయ రామారావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## భార్య వేధింపు కేసులో భర్త ఏడాది జైలు శిక్ష

### మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సరోజ




**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** భార్య ను వేదించిన భర్తకు కోర్టు ఏడాది జైలు శిక్ష 500 జరిమానా విధించినట్లు మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సరోజ ఒక ప్రకటనలో తెలియజేశారు.భార్య ను వేదించిన భర్త కు ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష 500 రూపాయలు జరిమానా విదిస్తూ గౌరవ కోడంగల్ జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీరామ్ తీర్పు వెల్లడించినారని మహిళా పోలీసు స్టేషన్ సిఐ సరోజ తెలిపినారు. వివరాలలోకి వెళితే 10 ఆగస్టు2019 రోజున లగచెర్ల గ్రామానికి చెందిన చౌదర్పల్లి సుజాత మహిళా పోలీసు స్టేషన్ కు వచ్చి తన భర్త అత్త మామలు అంతా కలిసి తనను అదనపు వరకట్నం కోసం వేదిస్తున్నారు ఆని ఫిర్యాదు చేశారు అప్పటి ఎస్ఐ శ్రీకాంత్ కౌన్సెలింగ్ నిర్వహించిన పిదప కేసు ను నమోదు చేసి విచారణ జరిపి నేరస్తుల మీద చార్జ్ షీట్ ను ఫైల్ చేసినట్లు తెలియజేశారు. కోడంగల్ కోర్ట్ నందు సమర్పించగా, గౌరవ కోడంగల్ మెజిస్ట్రేట్ కేసు యొక్క పూర్వ పరాలు పరిశీలించిన పిదప నేరస్తునికి సంవత్సరం పాటు జైలు శిక్ష మరియు 500 రూపాయలు జరిమానా విదిస్తూ తీర్పు వెల్లడించినారు. ఇట్టి కేసులో నేరస్తునికి శిక్ష పదదేవిదముగా పని చేసిన కోర్ట్ డ్యూటి ఆఫీసర్ రామకృష్ణను మహిళా పోలీసు స్టేషన్ సిఐ సరోజ అబినంధించినారు.

## వాటర్ సమస్యలు పరిష్కరించండి



**ఘట్కేసర్ సెప్టెంబర్, 08 (జనం సాక్షి) :** సిపిఐ పార్టీ ఘట్కేసర్ మండల సమితి ఆధ్వర్యంలో పోచారం మున్సిపల్ పరిధిలోని కేఎల్ మహేంద్ర నగర్ వికలాంగుల కాలనీ వాటర్ సమస్యలు పరిష్కారంకై భారత కమ్యూనిస్టు పార్టీ మేడ్చల్ జిల్లా సమితి పిలుపుమేరకు, జిల్లాలోని అన్ని మున్సిపల్ లో స్థానిక సమస్యలు పరిసకరమై కమిషనరలుకు మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఇట్టి సమస్యలను సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలనికి విజ్ఞప్తి చేస్తున్నామని, లేని ఎడలో జిల్లా వ్యాప్తంగా స్థానిక సమస్యల కొరకు ఉద్యమాలు నిర్మించబోతున్నాము. భారత కమ్యూనిస్టు పార్టీ తమరికి తెలియజేస్తున్నది లొట్టి ఈశ్వర్ ఘట్కేసర్ మండల కార్యదర్శి సిపిఐ సీనియర్ నాయకులు కల్లూరు జయచంద్ర, సీనియర్ నాయకులు అన్వర్, కాలనీ అధ్యక్షులు ఎన్ రాములు, బి రాజు, సిపిఐ మండల నాయకులు రామస్వామి పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లు, వార్డుల విభజనపై పార్టీలకు అవగాహన కల్పించిన ఎంపీడీఓ

**జిల్లెడ్ చౌదరిగూడ, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):** రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఓటర్లు, వార్డుల జాబితాల పూర్తి కావడంతో ప్రజాప్రతినిధులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. సోమవారం ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆల్ పార్టీ నాయకులకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్లు, పోలింగ్ స్టేషన్లు, వార్డులపై పూర్తి అవగాహన కల్పించారు. మొదటి పోలింగ్ స్టేషన్ తుమ్మలపల్లి, రెండో పోలింగ్ స్టేషన్‌గా జిల్లెడ్‌గా, ఇలా వార్డుల ప్రకారం పోలింగ్ స్టేషన్లు కేటాయించమని ఎంపీడీఓ పేర్కొన్నారు. అదే విధంగా గుంజల పహాడ్‌లో ఉన్న 32 పోలింగ్ స్టేషన్‌లను చలివేంద్ర పల్లి గ్రామంలో పెట్టాలని ఆల్ పార్టీ ప్రజాప్రతినిధులు తెలిపడంతో, తాను ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీఓ పేర్కొన్నారు. తారుమారైన ఓట్లను తొలగించడం, జతపరచడం తహసీల్దార్ జగదీశ్వర్ తీసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చలివేంద్ర పల్లి రాజు శేఖర్, సత్యం రెడ్డి, వెంకట్ నరసింహా రెడ్డి, టీఆర్ఎస్ మాజీ సర్పంచ్ బాబూరావు, బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య, డిఎస్పీ రాష్ట్ర నాయకులు బిక్షపతి, టీడీపీ పార్టీ అధ్యక్షుడు రజాక్, బీజేపీ అధ్యక్షుడు రాజు, బీసీ సేన అధ్యక్షురాలు జయ శ్రీకాంత్, బోయ చన్నయ్యలు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే "ఉల్లాస్ లక్ష్యం"

**మండల విద్యాధికారి హరిలాల్**

**బొంరాస్‌పేట, సెప్టెంబర్8 (జనంసాక్షి):**




పాఠశాల విద్యావకాశం పొందని 15 సంవత్సరాలు, ఆపైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడమే లక్ష్యంగా ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని మండల విద్యాధికారి హరిలాల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విద్యావాన్ల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీసీలు, వివోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక అక్షరాస్యత కీలకమైన జీవన నైపుణ్యాలు,ప్రాథమిక విద్య, వృత్తి నైపుణ్యాలు,నిరంతర విద్యా వంటి వాటిని సాధించడమే ఉల్లాస్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ఉల్లాస్ కార్యక్రమంలో మహిళా సంఘాల్లోని చదువురాని మహిళలకు చదవడం,రాయడం నేర్పించాలన్నారు.